RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**- సీపీఎం మండల కార్యదర్శి వర్థం సైదులు**



**అచ్చంపేట, జూన్ 09 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని సీపీఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్థం సైదులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో విలేకరుల పాత్ర కీలకమని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని జర్నలిస్టులు 14 ఏళ్లుగా స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

# వేగవంతంగా సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్, చిత్ర మిశ్రా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి చొప్పదండి, గంగాధర తహసీల్దార్ కార్యాలయాల్లో సమీక్ష**

**చొప్పదండి/గంగాధర: జూన్ 09 (తెలంగాణ వాణి)**
పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టర్ చొప్పదండి,గంగాధర తహసీల్దార్ కార్యాలయాలను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాదాబైనా మా దరఖాస్తుల పరిష్కారంపై తహసీల్దార్లతో కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ సంయుక్తంగా సమీక్ష నిర్వహించారు. సంబంధిత ఫైళ్లను



పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీసీఎల్ఏ మార్గదర్శకాల మేరకు సాదాబైనామా దరఖాస్తులు,రికార్డులు, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.రైతులు,ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.దరఖాస్తుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, పెండింగ్ కేసులను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభు త్వ సేవలు సకాలంలో అందే లా అధికారులు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు.ప్రజలకు అనుకూలమైన,స్నేహపూ ర్వక వాతావరణంలో సాదా బైనామా దరఖాస్తుల పరి ష్కారానికి చర్యలు చేపట్టాల ని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి దరఖాస్తుకు నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో కలెక్టరేట్ డీ సూపరింటెండెంట్ మోబిన్, చొప్పదండి,గంగాధర తహసీల్దార్లు నవీన్ కుమార్, రజితతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అజ్ఞాతంలో లేను అందరి మధ్యే ఉన్నా

## ట్రోలర్స్‌కు బండి సంజయ్ కౌంటర్

**కరీంనగర్, జూన్ 09 (తెలంగాణ వాణి)**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గత నాలుగు రోజులుగా బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా ఉంటున్నారని, ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. పలు సోషల్ మీడియా అకౌంట్లలో సంజయ్ పర్సనల్ కాంటాక్ట్ నంబర్ కూడా స్విచ్ఛాఫ్ చేసుకుని ఎవరికి కలవడం లేదన్న కామెంట్లు కూడా చేశారు. కుమారుడి ఫోక్సో కేసు తరువాత ఆయన సైలెంట్ మోడ్ లోకి వెళ్లారని, ఇప్పుడు ప్రధాన అనుచరుడు అరెస్ట్ తో ఆయన అంతర్మథనంలో పడిపోయారంటూ సోషల్ మీడియాలో బండి సంజయ్ పై ట్రోల్ చేస్తున్నారు. మంగళవారం ఉదయం నుండి ట్రోలింగ్ కు సంబంధించిన పోస్టులు వైరల్ అయ్యాయి. బండి సంజయ్ కుమార్ గత నాలుగైదు రోజులుగా తెరమీద కనిపించకపోవడంతో ఆయన గురించి వాకబు చేయడం మొదలైంది. బండి సంజయ్ సన్నిహితులు, ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులకు ఫోన్లు రావడంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లలేదన్న సమాధానాలు చెప్పాల్సిన పరిస్థితి ఎదురయింది.

**మొక్క నాటి...**

మంగళవారం ఉదయం నుండి ఆయనపై ట్రోల్ చేస్తున్న వారికి సోషల్ మీడియా వేదికగా ఎదురు దాడి చేయకుండా నేరుగా



ప్రజల్లోకి వచ్చేశారు కేంద్ర మంత్రి. తాను ఎక్కడకు వెళ్లలేదని అజ్ఞాతంలోకి అసలే వెళ్లలేదని చెప్పకనే చెప్పినట బండి సంజయ్ తన తల్లి పేరిట మొక్కను నాటారు. "ఏక్ పేడ్ మా కే నామ్" అని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపునందుకుని ఈ మేరకు కరీంనగర్ లో మొక్కను నాటారు బండి సంజయ్. ఈ సందర్భంగా గత నెలలో తల్లి అనారోగ్యానికి గురైె ఆమెకు చికిత్స చేయించిన క్షణాలను తలుచుకున్న కేంద్ర మంత్రి భావోద్వేగానికి లోనయ్యారు.

**అనారోగ్యమే...**

అయితే ఢిల్లీలో జరిగిన పలు అధికారిక కార్యక్రామల్లో హాజరైన అనంతరం కరీంనగర్ చేరుకున్న బండి సంజయ్ కుమార్ అస్వస్థకు గురయ్యారని తెలుస్తోంది. జ్వరంతో పాటు ఇతరాత్ర అనారోగ్యానికి గురి కావడంతో ఇంట్లోనూ ఉంటూ చికిత్స చేయించుకుంటున్నారని సమాచారం. అనారోగ్యానికి గురైన విషయం బయటకు పొక్కకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్త పడినట్టుగా తెలుస్తోంది. ఆయనకు రెస్ట్ అవసరమని డాక్టర్లు సూచించడం... ఇంట్లోనే చికిత్స అందిస్తుండడంతో ఈ విషయం పార్టీ శ్రేణులకు తెలిస్తే పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని గమనించే ఈ విషయాన్ని రహస్యంగా ఉంచాల్సి వచ్చిందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. అనారోగ్యంతో రెస్ట్ తీసుకుంటున్న బండి సంజయ్ అజ్ఞాతంలోకి వెళ్లారంటూ పుకార్లు పుట్టించడం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని వ్యాఖ్యానించారు. బండి సంజయ్ తరుచూ మీడియాలో కనిపిస్తే ఓ రకమైన వ్యాఖ్యలు... మీడియాకు దూరంగా ఉంటే మరో రకమైన కామెంట్స్ చేయడం వెనక ఆంతర్యం ఏంటో అంతుచిక్కడం లేదన్నారు.

# ప్రజా సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**- మార్నింగ్ వాక్‌లో భాగంగా లింగాల మండల కేంద్రంలో పర్యటన**



**అచ్చంపేట, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా పర్యటించి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బజార్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రజలు, చిరు వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలపై స్థానికుల నుంచి వివరాలు సేకరించి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా లింగాల పాత బస్టాండ్‌ను పునఃప్రారంభించి, ఆర్టీసీ బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పర్యటనలో భాగంగా అనారోగ్యంతో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కలిసి పార్టీ బలోపేతం, సంస్థాగత అభివృద్ధిపై





చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.